# రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభంజనం

- **బీఆర్ఎస్ విజయాన్ని ఏశక్తీ అడ్డుకోలేదు**
- **ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన పద్మశ్రీకాలనీ యువకులు**

కల్వకుర్తి, నవంబర్ 2: రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభంజనం వీస్తుందని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటీ పద్మశ్రీనగర్ కాలనీకి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన వందమంది యువకులు గురువారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరి మెడలో గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ వారికి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ..రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపడుతుందన్నారు. ఎన్నికల వరకు అలుపెరకుండా ముందుకు సాగాలని ఎమ్మెల్యే కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ప్రతిపక్ష పార్టీల కుయుక్తులకు తిప్పి కొట్టాలని సూచించారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజలకు వివరించాలని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మున్సిపల్ కౌన్సిలర్ సూర్యప్రకాశ్‌రావుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆకుతోటపల్లిలో..**

ఆమనగల్లు, నవంబర్ 2: పదేండ్లలో జరిగిన అభివృద్ధికి పట్టం కట్టాలని, బీఆర్ఎస్ పార్టీని మళ్లీ గెలిపించాలని మండల వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఆకుతోటపల్లిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోనుగోటి అర్జున్‌రావు ఆధ్వర్యంలో కల్వకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ పదేళ్లలో చేసిన అభివృద్ధి పనులను , ఇటీవల సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ 70 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ , బీజేపీలు ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు చూసి ఇతర రాష్ట్రాల సీఎంలు ఆదర్శంగా తీసుకొని, వారి రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షుడు నిట్ట నారాయణ, ఎంపీటీసీలు నిట్ట మంగమ్మ, దోనాదుల కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గండికోట శంకర్, శ్రీనునాయక్, పరమేశ్, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు వెంకటపురం శివ, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు వెంకటయ్య, నాయకులు రంగయ్య, విజయ్, సాయిలు, కృష్ణ, వెంకటరమణ, యాదయ్య, బాలయ్య, బాలకృష్ణ, రమేశ్, శ్రీనివాస్‌రావు, వెంకటయ్య, జంగయ్య, వెంకటయ్య, మైస య్య, జంగయ్య, రాములు ఉన్నారు.



కల్వకుర్తి: గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**బీఆర్ఎస్‌తోనే అన్నివర్గాలకు న్యాయం**

చారకొండ, నవంబర్ 2: బీఆర్ఎస్‌తోనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని చంద్రాయన్‌పల్లి ఎంపీటీసీ గోపిడి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గోకారం, చంద్రాయన్‌పల్లిలో కల్వకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్ మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు, మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**మాడ్గుల మండలంలో..**

మాడ్గుల, నవంబర్2: మండలంలోని గిరికొత్తపల్లి, అవురుపల్లి, నల్లవారిపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు అదిమల్ల పద్మ శ్రీను, పార్వతమ్మ, జంగయ్య గౌడ్, ఎంపీటీసీ బండారు బ్రహ్మంగౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ కళ్లు రాజవర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గౌని లాలయ్య గౌడ్, పవన్‌రెడ్డి, జైపాల్‌నాయక్, నిరంజన్, హరికృష్ణ, దినేశ్, మహేందర్, శ్రీకాంత్, ఆకాశ్, రాములు, యాదయ్య, వెంకటయ్య, వసురాంనాయక్, పాల్గొన్నారు.



ఆకుతోటపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారం

## నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

**- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు**




విలేకరులతో మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి శ్రీను

కల్వకుర్తి రూరల్, నవంబర్ 2: కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ శుక్రవారం నుంచి ప్రారంభంకానుంది. ఇందుకు సంబంధించి కల్వకుర్తి పట్టణంలోని తాసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాట్లను గురువారం రిటర్నింగ్ అధికారి శ్రీను పర్యవేక్షించారు. అనంతరం మాట్లాడుతూ నవంబర్ 3వ తేదీ శుక్రవారం నుంచి 10వ తేదీ శుక్రవారం వరకు ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థుల నుంచి ఉదయం 11గంటల నుంచి 3గంటల వరకు నామినేషన్‌లను స్వీకరిస్తామన్నారు. అభ్యర్థితో పాటు నలుగురికి మాత్రమే లోపలికి అనుమతి ఉంటుందని, రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి 100 అడుగుల వరకు వాహనాలకు అనుమతి లేదని వివరించారు. నామినేషన్ వేసే అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల నియమావళిని అనుసరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నామినేషన్‌లకు సంబంధించి సందేహాలను నివృత్తి చేసేందుకు కార్యాలయ ఆవరణలో ప్రత్యేకంగా సిబ్బందితో హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నామినేషన్ స్వీకరణకు నియోజకవర్గంలోని 262 పోలింగ్ కేంద్రాలలో వసతులు సిద్ధం చేస్తునట్లు వివరించారు. అలాగే 13న నామినేషన్‌ల పరిశీలన (స్క్రూటినీ),15న నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందని, అదేరోజు సాయంత్రం తుది జాబితా విడుదల చేస్తారని తెలిపారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవు

కడ్తాల్, నవంబర్ 2: కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. గురువారం మండలంలోని గాన్గుమార్ల తండా, కాన్గుబావితండా, కొండ్రిగానిబోడుతండాల్లో బీఆర్ఎస్ నాయకులతో ఆయన ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పేదల కష్టాలు తీర్చిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలబడాలని కోరారు. కాంగ్రెస్ ఓటేస్తే పాత రోజులు మళ్లీ వస్తాయని, కరెంట్ కోసం ఎదురుచూపులు తప్పవన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కారు గుర్తుకు ఓటు వేసి జైపాల్‌యాదవ్‌ని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు లక్పతీనాయక్, ఉప సర్పంచ్‌లు శారద, పాండునాయక్, శ్రీనునాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ సేవ్యానాయక్, వార్డు సభ్యులు శ్రీను, భీమన్, టికులాల్, సక్రు, చందర్, రాజ్‌కుమార్, మహేశ్, వంశీ, జగన్, హరిలాల్, గోపాల్, పాండు, రమేశ్, నరేశ్, కోట్యా, పవన్, రవి, లచ్చా, కిషన్ పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు**

మండలంలోని కొండ్రిగానిబోడు గ్రామ ఉప సర్పంచ్ శ్రీనునాయక్ ఆధ్వర్యంలో తండాకి చెందిన సభావట్ నాజం, సంగ్యా, దస్రు, దేవ్యా, నాగ్యా, ఎన్.నరేశ్, వీ.అరుణ్, భీమా, చంద్రు, మంగ్యా, సిద్ధు, ఆర్.నర్సింగ్‌తోపాటు మరో 20 మంది వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు జెడ్పీటీసీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి జెడ్పీటీసీ గులాబీ కండువాలు కప్పారు. కార్యక్రమం లో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనునా యక్, రైతుబంధు సమితి మండలాధ్య క్షుడు వీరయ్య, నాయకులు రాజు, గణేశ్, సేవ్యా పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జెడ్పీటీసీ దశరథ్ నాయక్, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, నాయకులు



పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పుతున్న జెడ్పీటీసీ దశరథ్‌నాయక్



తర్నికల్‌లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్, వైస్ ఎంపీపీ

## బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలి

కల్వకుర్తి రూరల్, నవంబర్ 2: గడపగడపకూ సంక్షేమ పథకాలను అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు అండగా నిలవాలని కల్వకుర్తి ఏఎంసీ చైర్మన్ విజయ్‌గౌడ్, మండల వైస్ ఎంపీపీ గోవర్ధన్ అన్నారు. గురువారం కల్వకుర్తి మండలం తర్నికల్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కల్వకుర్తి ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జైపాల్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించి, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా ఇద్దామన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి మూడోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకుందామని కోరారు. కార్యక్రమలో మాజీ ఏఎంసీ చైర్మన్ బాలయ్య, రైతుబంధు సమన్వయ సమితి కన్వీనర్ సురేశ్‌గౌడ్, నాయకులు గోరటి శ్రీనివాసులు, దేవయ్య, చంద్రయ్య, వెంకటయ్య, కృష్ణయ్య, నర్సింహ, వెంకటయ్య, పరశురాములు, రుక్కులు, మహేశ్, రాములు తదితరులు ఉన్నారు.

## 5న ఆమనగల్లులో కేటీఆర్ బహిరంగసభ

కల్వకుర్తి, నవంబర్ 2: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 5న ఆమనగల్లు మున్సిపాలిటీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తెలిపారు. సభకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్ హాజరవుతున్నారని చెప్పారు. 50వేల మందిని తరలించే ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని, రెండు మండలాలు, ఏడు మండలాల వారీగా జన సమీకరణకు కార్యచరణ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## నేడు మండలానికి ఎమ్మెల్యే రాక

ఊర్కొండ, నవంబర్ 2: మండలానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శుక్రవారం వస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరారెడ్డి తెలిపారు. పార్టీ మండల కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని బొమ్మరాజుపల్లిలో సాయంత్రం 5 గంటలకు, ముచ్చర్లపల్లిలో 6గంటలకు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని, రాష్ట్ర నాయకులు, జిల్లా, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కల్వకుర్తి ఆర్‌వో కార్యాలయం పరిశీలన

కల్వకుర్తి రూరల్, నవంబర్ 2: కల్వకుర్తిలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని రంగారెడ్డి కలెక్టర్ భారతి పరిశీలించారు. ఈసందర్భంగా శుక్రవారం నుంచి నామినేషన్ స్వీకరణకు కావాల్సిన ఏర్పాట్లపై ఆర్‌వో శ్రీను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆర్‌వో కార్యాలయం వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని, ఆవరణలో పోలీస్ బందోబస్తు గురించి డీఎస్పీ పార్థసారథిని అడిగి తెలుసుకున్నారు. అధికారులు ఎన్నికల నియమావళిని పాటించాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## నిర్భయంగా ఓటు వేయండి

మాడ్గుల, నవంబర్ 2: ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని రాచకొండ కమిషనర్ ఆఫ్ పోలీస్ దేవేంద్ర సింగ్ చౌహన్ అన్నారు. మండలంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ఎన్నికల సందర్భంగా గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, మండలంలోని 7మంది రౌడీ షీటర్లను అదుపులోకి తీసుకున్నామని, 90 మందిని బైండోవర్ చేశామన్నారు. 22చోట్ల చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలో ఇటీవల జరిగిన ఐదు చోరీల్లో, నాలుగు కేసులు ఛేదించి, సొమ్ము రికవరీ చేసి బాధితులకు అందజేశామన్నారు. మాడ్గుల పోలీస్ సిబ్బందిని కమిషనర్ అభినందించారు. కార్యక్రమంలో మహేశ్వరం డీసీపీ శ్రీనివాస్, ఏసీపీ కే ఎస్ రావు, సీఐ రాజశేఖర్, ఎస్సైలు రాములు, ఉపేందర్, పోలీసులు ఉన్నారు.